క్లుప్తంగా

మార్కెట్‌ను సందర్శించిన వ్యవసాయ విద్యార్థులు



అగ్రికల్చర్ మార్కెట్ ఎదుట విద్యార్థులు

జగిత్యాలఅగ్రికల్చర్: వ్యవసాయ విద్యలో భాగంగా కొడిమ్యాల మండలం పూడూరు రావెప్‌లో ఉన్న విద్యార్థులు బుధవారం కరీంనగర్ వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పంట ఉత్పత్తుల నాణ్యత తెలుసుకోవడానికి అనుసరిస్తున్న పద్ధతులు, ఇనాం కొనుగోళ్లు, మార్కెటింగ్‌లో రైతుల సమస్యల గురించి మార్కెట్ సెక్రటరీ హమీద్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్‌కు వచ్చిన పత్తి, మొక్కజొన్న, కందులను వ్యాపారులు కొనుగోలు చేసే తీరును పరిశీలించారు. కార్యక్రమంలో రావెప్ విద్యార్థులు ప్రవంతి, స్పందన, సోని, సత్య, జ్యోత్స్నలున్నారు.

ఎన్‌సీసీతో విద్యార్థుల్లో క్రమశిక్షణ



ఎన్‌సీసీ విద్యార్థులతో బెటాలియన్ ఆఫీసర్ జయంత

రాయికల్: ఎన్‌సీసీతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, సేవాభావం పెంపొందుతుందని కరీంనగర్ 9టీ బెటాలియన్ ఆఫీసర్ జయంత అన్నారు. పట్టణంలోని వివేకవర్ధిని ఉన్నత పాఠశాలలో బుధవారం ఎన్‌సీసీ శిక్షణను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సీసీ ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణతో పాటు, దేశభక్తి, సేవా దృక్పథం పెంపొందుతుందన్నారు. శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లతో ఉన్నతస్థాయి ఉద్యోగాలలో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కైరం సత్యం, ఉపాధ్యాయులు కుందారపు శ్రీనివాస్, ఉపేందర్, వైపీ.రావు, మోర విజయ్, నవీన్, భీమేశ్ పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు



విజేతలకు ట్రోఫీ అందిస్తున్న పీపీ రామకృష్ణ

ఇబ్రహీంపట్నం: మండలంలోని వేములకుర్తిలో బర్మ నాగేశ్ స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ముగిసింది. క్రికెట్ టోర్నమెంట్ విన్నర్‌గా నిలిచిన గోధూర్ జట్టుకు ట్రోఫీతో పాటు రూ. 8వేల నగదును నిర్మల్ జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గూడ్ల రామకృష్ణ అందచేశారు. కార్యక్రమంలో నాయకులు అంకతి రాజన్న, పెంట లింబాద్రి, సుదర్శన్, వెంకటాద్రి, రామనుజం, ఇంద్రయ్య, ముత్యం, గ్రామ యువకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులతో సమావేశం



మాట్లాడుతున్న ఎంపీడీవో శశికుమార్‌రెడ్డి

మల్లాపూర్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఇందిరమ్మ కమిటీ సభ్యులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శశికుమార్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని పైలట్ గ్రామంగా ఎంపిక చేసిన కొత్తదాంరాజుపల్లిలో కొంతమందికి ఇళ్లు మంజూరు చేశామన్నారు. అదే విధంగా మిగిలిన ఇళ్లను గ్రామాల వారీగా ప్రభుత్వం మంజూరు చేయనుందని పేర్కొన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి పొరపాట్లు జరగొద్దని, వచ్చిన దరఖాస్తుల్లో అత్యంత నిరుపేదలకు మాత్రమే మొదటి ప్రాధాన్యంతో అలాట్‌మెంట్ జాబితా తయారు చేయాలని అవగాహన కల్పించారు. సమావేశంలో అన్ని గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఒలింపియాడ్ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల: పట్టణంలోని లిటిల్ జీనియస్ హైస్కూల్ విద్యార్థులు ఈ–అభ్యాస్ అకాడమీ నిర్వహించిన ఒలింపియాడ్ పరీక్షల్లో ప్రతిభ చాటారు. ఆర్‌ఎంఎం,ఆర్‌ఎస్‌ఎం, బీ.మ్యాట్, కేసీసీ ఒలింపియాడ్ పరీక్షల్లో విద్యార్థులు 8 మంది ఉత్తమ ప్రతిభ చాటి బహుమతులు అందుకున్నారు. విద్యార్థులను కరస్పాండెంట్ మహదేవ్, ప్రిన్సిపాల్స్ రాధాకృష్ణా, వినోద, సంధ్యారాణి, ఉపాధ్యాయులు అభినందించారు.

‘భూభారతి’పై అవగాహన సదస్సులు

- నేటి నుంచి 29 వరకు జిల్లావ్యాప్తంగా నిర్వహణ
- కొత్త చట్టంపై రైతులకు వివరించనున్న అధికారులు
- ధరణి స్థానంలో అందుబాటులోకి రానున్న పోర్టల్



జగిత్యాల: భూ సమస్యలను పరిష్కరించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం నూతన చట్టాన్ని రూపొందించింది. భూభారతి (రికార్డ్స్ ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 చట్టం అమలులోకి రానుంది. ధరణి పోర్టల్‌లో అనేక సమస్యలున్నాయని, తాము అధికారంలోకొస్తే కొత్త చట్టాన్ని తీసుకొస్తామని కాంగ్రెస్ ప్రకటించిన విషయం తెల్సిందే. అనుకున్నట్లుగానే అందుబాటులోకి తేనుంది. ఈ చట్టంలో ఏ సమస్యను ఎవరు..? ఎన్ని రోజుల్లో పరిష్కరించాలి..? పరిష్కారం కాకుంటే ఎవరికి అప్పీలు చేసుకోవాలి..? వంటి మార్గదర్శకాలు విడుదల చేశారు. ఈనెల 17 నుంచి 29 వరకు అన్ని మండలాల్లో నూతన చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు కలెక్టర్ సత్యప్రసాద్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఇందులో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, ఆర్వోఆర్‌లో తప్పుల సవరణ, వారసత్వ భూములకు సంబంధించి సాదాబైనమా క్రమబద్ధీకరణ వంటివి ఉంటాయి. భూ హక్కులు కలిగిన రైతులందరికీ రూ.300 ఫీజుతో ప్రత్యేక పట్టాదారు పాస్‌బుక్‌లు జారీ కానున్నాయి.

అవగాహన సదస్సుల షెడ్యూల్

17న రైతు వేదిక, బుగ్గారం ఉదయం 10–12.30 గంటల వరకు, ఇబ్రహీంపట్నం రైతు వేదికలో మధ్యాహ్నం 1.30–04 గంటల వరకు,
19న ఉదయం బీమారం ఎంపీపీఎస్ స్కూల్, మధ్యాహ్నం వెల్గటూర్ రైతువేదిక,
21న ఉదయం మెట్‌పల్లి విదిత్‌రెడ్డి ఫంక్షన్‌హాల్, మధ్యాహ్నం గొల్లపల్లి గ్రామపంచాయతీ ఆఫీస్,
22న ఉదయం సారంగాపూర్ రైతువేదిక, మధ్యాహ్నం పెగడపల్లి రైతువేదిక,
23న ఉదయం జగిత్యాల ఎస్వీఎల్‌ఆర్ గార్డెన్, మధ్యాహ్నం కథలాపూర్ రైతువేదిక,
24న ఉదయం మల్యాల రైతువేదికలో, మధ్యాహ్నం కథలాపూర్ రైతువేదికలో, 25న ఉదయం కోరుట్ల అష్టలక్ష్మీ ఆలయం,మధ్యాహ్నం బీర్‌పూర్ గ్రామపంచాయతీ కార్యాలయం,
26న ఉదయం జగిత్యాల రూరల్ ఎస్వీఎల్‌ఆర్ గార్డెన్, మధ్యాహ్నం మల్లాపూర్ రైతువేదిక,
28న ఉదయం మేడిపల్లి రైతువేదిక, మధ్యాహ్నం ఎండపల్లి రైతువేదిక, 29న ఉదయం రాయికల్ పద్మశాలీ కల్యాణ మండపం, మధ్యాహ్నం కొడిమ్యాల రైతువేదిక, పూడూరులో నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రైతులు తప్పకుండా హాజరుకావాలని కోరారు.



కథలాపూర్: మండలంలోని భూషణరావుపేట– నిజామాబాద్ జిల్లా కోనాపూర్ గ్రామాల మధ్య డబుల్ రోడ్డు పనులు ఏడాదిన్నర క్రితం చేపట్టారు. రోడ్డును తవ్వి మట్టిని పోసి వదిలేయడంతో ఆ రోడ్డు గుండా వెళ్లే వాహనదారులు ఇబ్బందిపడుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు చొరవ చూపి అసంపూర్తిగా ఉన్న డబుల్ రోడ్డు పనులు పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి: లక్ష్మీకాంత్
ఆర్‌అండ్‌బీ ఏఈ, కథలాపూర్ : 7702537843

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న మహిపాల్‌రెడ్డి

జగిత్యాలరూరల్: రైతులు ప్రభుత్వ మద్దతు ధరకే ధాన్యం విక్రయించాలని సింగిల్ విండో చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలం మోరపల్లిలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు అయిండ్ల రాజిరెడ్డి, భాస్కర్‌రావు, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి: మండలంలోని దమ్మన్నపేట, మోత్కరావుపేట, గోవిందారం, వెంకట్రావుపేట,ఒడ్యాడ్, కాచారం గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏనుగు రమేశ్ రెడ్డి, మేడిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్ ప్రారంభించారు.కార్యక్రమంలో నాయకులు, సీసీలు, రైతులు పాల్గొన్నారు.

నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మల్యాల: మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం ప్రారంభించనున్నారు. మల్యాలలో ఉదయం 8గంటలకు, మార్కెట్‌యార్డులో 8.15గంటలకు, నూకపల్లిలో 8.45గంటలకు, రామన్నపేటలో 9గంటలకు ఎమ్మెల్యే కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తారని నాయకులు పేర్కొన్నారు.

కథలాపూర్: మండలంలోని భూషణరావుపేట, చింతకుంట, పెగ్గెర్ల, దూలూర్, సిరికొండ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఏపీఎం నరహరి, వైస్ చైర్‌పర్సన్ పులి శిరీషా, డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

అటవీ భూముల కబ్జాపై ప్రశ్నిస్తే కేసులా..?

కథలాపూర్: అటవీ భూములను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అటవీశాఖ అధికారులను ప్రశ్నిస్తే తమపై కేసులు బనాయించారని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేశ్‌గౌడ్ అన్నారు. మండలంలోని ఇప్పపల్లి శివారులో సుమారు 200 ఎకరాల అటవీభూమిని ఇతర గ్రామస్తులు కబ్జా చేశారని, ఏడాదిన్నరగా అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదని, ఎందుకు చర్యలు తీసుకోలేదని అధికారులను ప్రశ్నిస్తే తనతోపాటు ఇప్పపల్లి గ్రామస్తులపై కేసులు బనాయించారని తెలిపారు. ఉన్నతాధికారులు చొరవ చూపి అటవీభూముల కబ్జాలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

గ్రీన్ ఛానల్‌తో వేతనాలు హర్షణీయం

జగిత్యాలరూరల్: వచ్చే నెల నుంచి గ్రీన్‌ఛానల్ ద్వారా వేతనాలు ఇవ్వాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేయడం హర్షణీయమని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి పులి మల్లేశం అన్నారు. బుధవారం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలని, జీవో నంబరు 51ను సవరించాలని, రాష్ట్ర వ్యాప్తంగా 53 వేల మంది గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారని, జనాభా ప్రతిపాదికన కాకుండా వారి పేర్లు కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని వారికి కూడా వేతనాలు ఇవ్వాలన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 2025 మార్చి 25న ఏప్రిల్ 19 తర్వాత సమ్మెలోకి వెళ్తున్నామన్నారు.

స్థానిక ఎన్నికలకు బీజేపీ శ్రేణులు సిద్ధం కావాలి



మాట్లాడుతున్న వికాశ్‌రావు

కథలాపూర్: స్థానిక సంస్థల ఎన్నికలకు బీజేపీ శ్రేణులు సిద్ధం కావాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చెన్నమనేని వికాశ్‌రావు అన్నారు. మండలంలోని గంభీర్‌పూర్, తాండ్యాల, సిరికొండ, కథలాపూర్, దుంపేట గ్రామాల్లో బుధవారం నిర్వహించిన ‘గావ్ చలో.. బస్తీ చలో’ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతీ గ్రామంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. అన్ని వర్గాల సంక్షేమం కోరేది బీజేపీ ప్రభుత్వమని, కేంద్రంలో సుస్థిర ప్రభుత్వం బీజేపీతో సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు మల్యాల మారుతి, నాయకులు వెంకటేశ్వర్‌రావు, సత్యనారాయణ, ఆనంద్‌రెడ్డి, గాంధారి శ్రీనివాస్, కథలాపూర్ మహేశ్, గట్ల అంజయ్య, జలందర్, ప్రతాప్, కిశోర్ పాల్గొన్నారు.

నేడు అల్లీపూర్‌లో జై భీమ్ జై బాపు, జై సంవిధాన్ ర్యాలీ

రాయికల్: మండలంలోని అల్లీపూర్‌లో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై భీమ్ జై బాపు జై సంవిధాన్ ర్యాలీ నిర్వహించనున్నట్లు మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి బుధవారం తెలిపారు. మాజీ మంత్రి జీవన్‌రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. అల్లీపూర్‌లోని అంబేడ్కర్ విగ్రహం నుంచి చాకలి ఐలమ్మ విగ్రహం వరకు రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహిస్తున్నట్లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



అగ్నిప్రమాదంపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది


మెట్‌పల్లి: అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఫైర్ అధికారి బండారి మల్లికార్జున్ సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని పలు అపార్ట్‌మెంట్లలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించి అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అవగాహన ఉంటే ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించే అవకాశముంటుందన్నారు.

ధర్మపురి: అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా మండలంలోని బుద్దేశ్‌పల్లెలో బుధవారం అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫైర్ అధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలు జరిగినపుడు, సిలిండర్ లీకైతే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది లక్ష్మీనారాయణ, ఎల్‌ఎఫ్, తదితరులున్నారు.

పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలి

మల్లాపూర్: అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలన్న ఉత్తర్వులను బేఖాతరు చేసిన పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకుడు ఎర్ర రమేశ్ అన్నారు. బుధవారం మల్లాపూర్ మండల పరిషత్ కార్యలయంలో ఎంపీడీవో శశికుమార్‌రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. జయంతి వేడుకలను నిర్వహించని వారిపై రాష్ట్ర ఎస్సీ కమిషన్, జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు పులేరి రాము, సీనియర్ నాయకులు సిద్ధ బాలరాజు, దళిత రాజు, దామెర రాజశేఖర్, ఉయ్యాల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల పెంపునకు కృషి



ధర్మపురిలో మాట్లాడుతున్న ఎంఈవో

ధర్మపురి: ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల సంఖ్యను పెంపునకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో సీతామహాలక్ష్మి అన్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం మండలంలోని హెచ్‌ఎంలు, కాంప్లెక్స్ ఎంఎన్‌వోలతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అన్ని వసతులతో పాటు అర్హత గల ఉపాధ్యాయులతో విద్యాబోధనలు చేపడుతుందని ప్రైవేట్‌కు దీటుగా కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను మరింత బలోపేతం చేయుటకు కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వారి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల ఎంఎన్‌వో శంకరయ్య, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు శ్రీనివాస్, ప్రభాకర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

అదనపు ట్రాన్స్‌ఫార్మర్ బిగింపు

మేడిపల్లి: మన్నెగూడెం సెక్షన్ విద్యుత్ శాఖ పరిధిలోని దేశాయిపేట, ఈదుల లింగంపేట గ్రామాల్లో సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా వివిధ ప్రాంతాల్లో నాలుగు సింగల్ ఫేస్ 25 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్స్ నూతనంగా బిగించినట్లు మన్నెగూడెం ఏఈ అశోక్ తెలిపారు.కార్యక్రమంలో కోరుట్ల రూరల్ ఏడీఈ బి.రఘుపతి , లైన్‌మెన్, జూనియర్ లైన్‌మెన్, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం వెల్లులలో పశువైద్య,సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు బుధవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఆవులు,గేదెలు, దూడలకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. కార్యక్రమంలో మెట్‌పల్లి ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్, మండల పశువైద్యాధికారి మనీషా,పశు వైద్యుడు అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.



కోరుట్ల: పట్టణంలో వార సంత జరిగే పోలీస్ స్టేషన్ ఏరియాలో బుధవారం సాయంత్రం ట్రాఫిక్ జాం అయింది. దీంతో ఆ రోడ్డు మీదుగా ప్రయాణించే ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆటోలు, బస్సులు, ద్విచక్ర వాహనాలు ఎక్కడికక్కడ నిలిచి పోయాయి. ప్రతీ బుధవారం ఇలాంటి పరిస్థితే ఎదురవుతుందని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

జగిత్యాల: విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజనీకాంత్ అన్నారు. జిల్లా కార్యాలయంలో మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పట్టించుకోకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కారం కోసం కనీసం మంత్రి సైతం లేరని ఆరోపించారు. విద్యారంగానికి బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి 7.57 శాతం నిధులు కేటాయించారని అన్నారు. ఇప్పటికైనా విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు వినోద్, చాంద్, శ్యాముల్, సందీప్, గణేశ్ పాల్గొన్నారు.

గుమ్లాపూర్‌లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కోరుట్ల రూరల్: మండలంలోని గుమ్లాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతిజ్ఞ నిర్వహించి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొంతం రాజం, ఏఎంసీ చైర్మన్ అంజిరెడ్డి, సీనియర్ నాయకుడు సత్యం రావు, కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్, సత్యనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండలంలోని యామాపూర్‌లో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైనదిగా ప్రపంచంలోని గొప్ప రాజ్యాంగంగా భావిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ ఎలాల వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీసెల్ అధ్యక్షులు దుదిగాం గంగాధర్, కిసాన్ సెల్ అధ్యక్షులు క్యాతం తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఫొటోకు అవమానం



గోడకు ఫొటో తగిలిస్తున్న నాయకులు

మల్లాపూర్: అంబేడ్కర్ ఫొటోను అగౌరపరిచేలా చెత్తబుట్ట పక్కన ఉంచిన ఘటన ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం చోటుచేసుకుంది. అంబేడ్కర్ జయంతిని నిర్వహించని కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని యువజన సంఘాలు ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లారు. అయితే ఎంపీడీవో కుర్చీ పక్కన అంబేడ్కర్ ఫొటోని కింద ఉండడాన్ని గమనించి ఆగ్రహం వ్యక్తంచేశారు. జయంతిలో ఎంపీడీవో పాల్గొనకపోవడం.. ఆయన కార్యాలయంలోనే కుర్చీ పక్కన ఫొటో ఉంచడంపై అధికారులను నిలదీశారు. ఎంపీడీవో శశికుమార్ ఎదుటే అంబేడ్కర్ ఫొటోను గోడకు తగిలించారు. ఇలా అవమానకరంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని అంబేడ్కర్ యువజన సంఘాల రాష్ట్ర నాయకులు ఎర్ర రమేశ్ డిమాండ్ చేశారు.

పోషకాహారంతో ఆరోగ్యం

రాయికల్: పట్టణంలోని 9 వార్డు, ఇటిక్యాల అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్వాడా కార్యక్రమంలో గర్భిణులకు సీమంతం నిర్వహించారు. అనంతరం పోషకాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: బిడ్డ పుట్టగానే ముర్రు పాలు పట్టాలని ఐసీడీఎస్ సీడీపీవో మణెమ్మ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్‌లో భాగంగా పోషణ పక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శోభరాణి, హెల్త్ సూపర్‌వైజర్ హేమలత, తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి: చిరు ధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలు తీసుకోవడం సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మహేశ్వరీ, సుభద్ర అన్నారు. మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం వంటల ప్రదర్శన చేపట్టారు. చిరుదాన్యాలు ప్రయోజనాలు, పోషక విలువలపై కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

కథలాపూర్: గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని ఆర్‌బీఎస్‌కే క్లస్టర్ వైద్యాధికారి సురేంద్ర కుమార్ అన్నారు. బుధవారంభూషణరావుపేట, సిరికొండ గ్రామాల్లో పోషకాహార పక్షోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హైమాది బేగం, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సారంగాపూర్: మండలంలోని పోచంపేటలో పోషణ పక్వాడా కార్యాక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం బాలింతలు, గర్భిణులు, మహిళలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవికుమార్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.